తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
24 మార్చి 2024
పేజీలు : 08
Follow :

# విభేదాలు పక్కనపెట్టి అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి

- **మంత్రి సీతక్క పిలుపు**

**ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి) :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని విభేదాలను పక్కనపెట్టి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గంలోని జే కే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తవారు పాతవారు అనే విభేదం లేకుండా పార్టీలోకి ఎవరు వచ్చినా వారి నైపుణ్యతను బట్టి వారితో పని తీసుకోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఒకే ఎమ్మెల్యే ఉన్నాడని మిగతా ఆరు నియోజకవర్గాల్లో పని చేసే కార్యకర్తలకు బలం చేకూరాలంటే బలమైన నాయకులు ముందుండి నడిపించాలని ఆమె అన్నారు. నాయకులు, కార్యకర్తలను, ప్రజలను, ఓటర్లను కాపాడుకోవాలని మిమ్మల్ని కాపాడేందుకు మేమున్నామని వారికి మంత్రి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని పార్లమెంట్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం నాడు నేడు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఖచ్చితంగా పనిచేస్తుందని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని వారి దొంగాట అందరికీ అర్థమైంది అన్నారు. అక్షింతల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిజెపి కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే ఇక్కడ అభ్యర్థిని గెలిపించి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. బిజెపి ప్రధాని మోడీ ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంలో మాటలు చెప్పారు అని క్షేత్రస్థాయిలో పనిచేసి చూపించిన దాఖలాలే లేవన్నారు. ఇంటింటా కాంగ్రెస్ అభివృద్ధి పనులను చూపించాలని, బడుగు బలహీన వర్గాలకు ఉపకరించే విధంగా అన్ని చట్టాలను తెచ్చింది కాంగ్రెస్ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, బోత్ ఇన్చార్జి గజేందర్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్, మునిసిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, వైస్ చైర్మన్ కావలి సంతోష్, పార్లమెంటు బరిలో నిలిచే ఆశావహులు ఆత్రం భాస్కర్, ఆత్రం సుగుణ లతోపాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పసుపుల బ్రిడ్జిని సందర్శించిన మంత్రి సీతక్క

**ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి) :** బ్రిడ్జి నిర్మించిన అనతి కాలంలోనే అకాల వర్షానికి కొట్టుకుపోయిన పసుపుల బ్రిడ్జిని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ సందర్శించారు. శనివారం బ్రిడ్జిని సందర్శించిన సందర్భంగా వారు మాట్లాడారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, ఎంబి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సప్పిల్ రెడ్డి, ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణి వీడాలి

- **సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకులు కామ్రేడ్ వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బందు సాయిలు మాట్లాడుతూ మోడీ సర్కార్ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు చెప్పారు. మోడీ సర్కార్ ను జరగబోయే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుజరాత్ గోద్రా ఘటనకు బాధ్యుడైన నరహంతక నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఈ పది సంవత్సరాల కాలంలో ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడని, ఉద్యమకారులను అణచివేస్తున్నాడని, బ్రిటిష్ కాలం నాటి నల్ల చట్టాలను అమలు చేస్తున్నాడని ఆరోపించారు. ఈడీలను ఐటీలను సిబిఐ లను తమ జేబు సంస్థగా ఉపయోగించుకుంటున్నాడని, గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష పార్టీలను లొంగదీసుకుంటున్నాడని, తన మాతృ సంస్థ అయినా ఆర్ఎస్ఎస్ విధానాలను భారతదేశంలో అమలు చేస్తున్నాడని విమర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి దాని స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నాడని, చరిత్రను మొత్తం వక్రీకరిస్తున్నాడని, నూతన సిద్ధాంతాన్ని పక్కన పెట్టాడని, టిప్పు సుల్తాన్ చరిత్రను తిరగరాస్తున్నాడని అన్నారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రతిపక్షాల గొంతులు నొక్కుతున్నాడని, ఇటీవల కాలంలో ఎస్బిఐ బ్యాంకు బయటపెట్టిన ఎలక్ట్రోల బాండ్స్ వివరాలలో బిజెపి అవినీతి బయటపడిందని తెలిపారు. దాన్ని కప్పిపుచ్చుకోవడానికే సిపిఏ తీసుకొచ్చాడని, అందులో భాగంగానే ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నాడని దబ్బులను విచ్చలవిడిగా వెదజల్లి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి, ప్రతిపక్షాల గొంతులు నొక్కి తిరిగి అధికారంలోకి రావాలనే కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. భారతదేశంలో ఇండియా కూటమికి రోజురోజు ఆదరణ పెరుగుతుందని, అధికారంలోకి ఇండియా కూటమి రాబోతుందనే సంకేతాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాయని, దీన్ని అరికట్టడానికి ఇండియా కూటమికి వెన్నుపూసలా ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీని అనగదొక్కాలని విశ్వ ప్రయత్నాలు బిజెపి సర్కారు చేస్తుందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను సీజ్ చేసిందని, కనీసం ఎన్నికల ఖర్చు కూడా కాంగ్రెస్ పార్టీకి లేకుండా మోడీ సర్కారు భారీ కుట్ర చేసిందని, ప్రజలు, మేధావులు, విద్యార్థులు, యువజనులు, సకలజనులు కాంగ్రెస్ పార్టీ అకౌంట్లను సీజ్ చేయడం ఖండించాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమికి భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు.



## అంగన్వాడి కేంద్రాల్లోనే పౌష్టికాహారం

- **జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి**



**పాలకుర్తి, మార్చి 23 (జనంసాక్షి) :** అంగన్వాడి కేంద్రాల్లోనే గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందుతుందని జనగామ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జె.జయంతి అన్నారు. పోషణ పక్వాడ్ ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల వేడుకల హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో ఏ. రాములు తో కలిసి జయంతి మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలతో పాటు 6 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ అంగన్వాడి కేంద్రాల్లోనే పోషకాహారం అందుతుందని తెలిపారు. చిన్నారులకు 6 నెలలు పూర్తికాగానే ఆహారం అందించాలని సూచించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు అందించాలని సూచించారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని అన్నారు. అంతకుముందు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ పుష్పలత, డిసి రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు మల్లేశ్వరి,తహెరాబేగం, అంగన్వాడి టీచర్ల , ఆయాలు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



**చెన్నూర్, మార్చి, 23 (జనం సాక్షి) :** పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకా వెంకటస్వామి మనవడు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి కుమారుడు వంశీకృష్ణ గొప్ప వ్యాపారవేత్త యూఎస్ఏ యూనివర్సిటీలో సైన్స్ లో పట్టా పొందిన మంచి విద్యార్థి నాయకుడు చాలా తక్కువ సమయంలో వ్యాపారంలో గొప్ప పదోన్నతి పొందిన వ్యాపారవేత్త ,గ్రీన్ మొబిలి టికి బాటలు వేసి ఆటం అనే ఎలక్ట్రిక్ బైక్ని స్థాపించి సొంతగా ఎలక్ట్రిక్ బైక్ తయారీ ని వాహనాలకు ఆరు పేటెంట్ హక్కులను పొంది ఆయన యువతకు 500 కు పైగా ఉద్యోగాలను కల్పించి యువతకు అండగా నిలిచిన యువ నాయకుడు, ప్రపంచంలోనే మొట్టమొదటి సోలార్ గ్రూప్ ఆవిష్కర్త ,ఇలాంటి గొప్ప అనుభవాలతో ఉన్న యువ నాయకులు, రాజకీయాలలో లేని అటువంటి సమయంలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో తనదంటూ ముద్ర వేసుకున్న నాయకుడు ప్రజా క్షేత్రంలో ప్రజా నాయకునిగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ముందుకు రావడం అతని ఆలోచన శైలి పెద్దపెల్లి ఎంపీ స్థానంలో యువతను ఒక దారిలో పెడుతూ యువతకి అండగా నిలుస్తూ నేనున్నానంటూ అనతి కాలములో తన తండ్రితో ఆయా నియోజకవర్గాలలో తిరుగుతూ గ్రామాలలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలని పరిష్కార దిశగా విశాఖ ట్రస్ట్ నుండి బోర్వెల్ వేయించి పేదలకు మంచినీరు అందించడం జరిగింది. పేద ప్రజల కష్టాల్లో తోడుండే నాయకుడిగా అధికారంలో లేక ముందే సేవలందిస్తూ నేడు ఎంపీ అభ్యర్థిగా రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం గా భావించి తనను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించి నట్లయితే నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతరం శ్రమించే నాయకుడిగా ఉంటారని తన తాత వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ మరింత ముందుకు వెళ్ళే దిశగా నియోజకవర్గ ప్రజలుగా మనమంతా ఆయన వెంట ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ నాయకులు యువత కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్వీప్-2024 కార్యక్రమం

- **ఆర్‌పిలతో ఓటరు ప్రతిజ్ఞ**




**వరంగల్ ఈస్ట్, మార్చ్ 23 (జనం సాక్షి) :** మెప్మా ఆధ్వర్యం లో స్వీప్-2024 మెప్మా ఆధ్వర్యం లో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ , ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) శుక్రవారం ప్రధాన కార్యాలయం లోని మెప్మా భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మెప్మా అధికారులు హాజరై ఓటు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భం గా టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ మాట్లాడుతూ సాధారణ లోక్ సభ ఎన్నికలు-2024 నిర్వహణ నేపద్యం లో జిల్లా ఎన్నికల అధికారి,(డి ఈ ఓ) బల్దియా కమీషనర్ ఆదేశాల మేరకు ప్రజల్లో ,ఎస్ హెచ్ జీ బృంద సభ్యులను ఆర్ పి లను భాగస్వాములను చేసి ఎన్నికల పట్ల ఆసక్తిని పెంచి పోలింగ్ శాతాన్ని పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భం గా ఆయన తెలిపారు. అనంతరం ఆర్ పి లచే ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో టి ఎం.సి రమేష్ సి ఓ శ్రీలత ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు అంగడి వేలం వాయిదా

**తొర్రూరు, 23 మార్చి (జనం సాక్షి) :** తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంత అంగడి వేలంపాట వాయిదా వేయడం జరిగిందని తొరూరు పురపాలక సంఘం కమిషనర్ తెలియజేస్తూ 2024- 2025 ఆర్థిక సంవత్సరంకు గాను అంగడివేలం 28- 3 -2024 రోజున నిర్వహించుటకు అంగడి వేలం కరపత్రాలను పురపాలక సంఘాలకు మరియు గ్రామ పంచాయతీలకు పోస్టు ద్వారా పంపించారు. కానీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమావళి నిబంధనల ప్రకారం 28 -3 -2024 నాడు నిర్వహించాల్సిన పశువుల ,మేకలు- గొర్రెలు మరియు తై బజార్ (గంప చిట్టి) అంగడి వేలం పాటను వాయిదా వేశారు. ఎన్నికల నియ మాలవాలి అయిపోయిన తదుపరి అంగడివేలం తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**చిట్యాల మార్చి 23 (జనంసాక్షి) :** మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ను పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుల్స్ మండలంలోని జడల్ పేట క్రాస్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రేగొండ మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ జలుగూరి చిరంజీవి, ట్రాక్టర్ ఓనర్ లింగాల గ్రామానికి చెందిన రాదండి కుమారస్వామి లపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి శ్రావణ్ కుమార్ హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

- **వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి**



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 23 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గత ఐదు రోజుల క్రితం మునిగెల రాహుల్ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి శనివారం రోజున గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబాన్ని పరామర్శిం చారు. అనం తరం మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మారపాక రాములు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- **రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత**
- **ఎస్ఐ ప్రసాద్**



**టేకుమట్ల, మార్చి 23 (జనంసాక్షి) :** మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామ శివారు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు టేకుమట్ల ఎస్సై గోగికారి ప్రసాద్ శనివారం తెలిపారు. ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ (వి) గ్రామం నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారనే విశ్వాసనీయ సమాచారం మేరకు రామకృష్ణాపూర్(వి) గ్రామంలో తనిఖీలు నిర్వహించగా గ్రామపంచాయతీ సమీపంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేని రెండు ట్రాక్టర్లు పట్టుబడ్డాయని,అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన రామకృష్ణాపూర్ (వి)గ్రామానికి చెందిన నలిమెల నాగరాజు,టీఎస్ 03 ఈఎన్ 2571 పైన,ఇంకో ట్రాక్టర్ డ్రైవర్ అయినా చెక్క వెంకటేష్ గ్రామం రామకృష్ణాపూర్ (వి) ఏపీ 36 ఎక్స్ 5459 నెంబర్ గల ట్రాక్టర్ల పై అటుగా వెళుతున్న ఇద్దరు పంచుల సమక్షంలో కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై గోగికారి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ చలివాగు,మానేరు వాగు పరిసర ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,నిబంధనలు అతిక్రమించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ కే చంద్రశేఖర్,కానిస్టేబుల్ ఎన్ మధుకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి తొర్రూరు అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

**తొర్రూరు టౌన్, మార్చి 23 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీలో నేను గత 12 సంవత్సరాల నుండి వివిధ బాధ్యతలు స్వీకరించిన నాకు గతంలో బీజేవైఎం మండల నాయకునిగా,బీజేపీ బూత్ కన్వీనర్ గా, ఓబీసీ మోర్చా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తొర్రూర్ మున్సిపల్ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. నాపై నమ్మకంతో తిరిగి నాకు బీజేపీ తొర్రూర్ మున్సిపల్ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబుకు బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షులు శ్రీ యలమంచిలి వెంకటేశ్వర రావుకు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మొసంగి మురళి, ధర్మారాపు వెంకన్న , తొర్రుర్ మున్సిపల్15వ వార్డు కౌన్సిలర్ బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ కు అలాగే తొర్రుర్ మండలం లోని సీనియర్ నాయకులందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- **ఎస్సై సాయి బాబు**



**భీమదేవరపల్లి, మార్చి 23(జనం సాక్షి) :** ఎన్నికల కోడ్ అమలులో వున్నా నేపథ్యంలో హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ముల్కనూర్ ఎస్సై సాయి బాబు పేర్కొన్నారు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో శనివారం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా మద్యం సేవించి గొడవలు సృష్టించిన, రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ అల్లర్లు చేసిన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండలంలో తిరిగే వాహనాలపై గాని, జనాలపై గాని రంగులు చల్లకూడదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని శాంతి భద్రతలకు సహకరించాలని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శ



**నేరడిగొండ మార్చి23(జనంసాక్షి) :** మండల కేంద్రానికి చెందిన అశోక్ గౌడ్ గంగారెడ్డి ఇటీవలే మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం రోజున బాధితుల ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ఎంపీపీ రాథోడ్ సజన్ స్థానిక ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి ఎంపీటీసీ పందరి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి రవీందర్ రెడ్డి లక్ష్మన్ సురేందర్ ప్రతాప్ జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాధవ్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

● రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొడవండ్ల ప్రేమ్ కుమార్



**దోర్నకల్, మార్చి 23( జనం సాక్షి) :** తెలంగాణ తల్లిగా భావించే చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దోర్నకల్ రజక సంఘం మండలం ప్రధాన కార్యదర్శి కొడవండ్ల ప్రేమ్ కుమార్, గొల్లచర్ల గ్రామ కార్యదర్శి కొడవండ్ల వెంకన్న డిమాండ్ చేశారు. దోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో శనివారం విలేకరుల సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ ఇటివలే మల్కాజిగిరి నియోజకవర్గంలోని జ్యోతి నగర్ దోబిఘాట్లో ధ్వంసం చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని లేనివేడల రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘం తరఫున ఉద్యమం చేస్తామని వాళ్లు హెచ్చరించారు. రజక కులస్తులను కించపరిచే విధంగా చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వెంటనే శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లచర్ల గ్రామ రజక సంఘం కార్యదర్శి కొడవండ్ల వెంకన్న, గూడూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ ప్రతినిధి మార్చి 23 (జనం సాక్షి) :** దుగ్గొండి మండలంలో పలు వివాహ శుభకార్యాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఊరటి రవి – ఉపేంద్ర దంపతుల కుమారుడు "ప్రేమ్ చందర్ రెడ్డి – సింధు" ల రిసెప్షన్ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని బిక్కాజి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపిటిసి గాదం ప్రమీల – చంద్రమల్లు దంపతుల కుమారుడు "హరీష్-శ్రీ నవ్య"ల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు, సుకినె రాజేశ్వర్ రావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ శాన బోయిన రాజ్ కుమార్, సొసైటీ చైర్మన్ ఊరటి మహిపాల్, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచ్ లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

● సూపర్ వైజర్ శ్రీలత

**ఖానాపూర్ రూరల్ 23 మార్చి (జనం సాక్షి):** గర్భిణులు బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి అని ఖానాపూర్ స్త్రీ శిశుసంక్షేమ శాఖ సూపర్ వైజర్ శ్రీలత అన్నారు. శనివారం సుర్జాపూర్ బుడగ జంగం వాడలో ని సెంటర్ లో పోషణ పక్షం లో ని భాగంగా పిల్లలకు అన్న ప్రాసన, గర్భిణుల కు శ్రీమంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భాగ్య,రమ, వైశాలి,సరస్వతి,శిలా పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు

# ఓటుహక్కు వినియోగించుకోవాలి

● మంచిర్యాల డిఆర్డిఓ కిషన్




**రామకృష్ణాపూర్, మార్చి 23, (జనంసాక్షి) :** మందమర్రి మండలములో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల క్షేత్ర స్థాయి పరిశీలన నిమిత్తం మంచిర్యాల డి ఆర్ డి ఓ ఎస్.కిషన్ పులిమడుగు గ్రామ పంచాయితిలో ఉపాది హామీ పథకం క్రింద చేపడుతున్న నీటి కుంట పనులను శనివారం తనిఖీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు లేని వారు సంబదిత గ్రామ బి ఎల్ ఓ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ అందజేశారు. అనంతరం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ లోని నర్సరీ ని సందర్శించారు. ఈ కార్యక్రమములో ఎంపీడీవోఎస్. రాజేశ్వర్, సదానందం, నోడల్ అధికారి, ఎండి. రజియా ఏపీఓ, రఘు (ఈ సి) , సంబదిత పంచాయతీ కార్యదర్శులు తిరుమల్ గౌడ్, టి ఏ సంబదిత ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వంపై సమరానికి సమయం ఆసన్నం

● సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, మార్చి 23, (జనంసాక్షి) :** మతో న్మాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ అన్నారు. షాహీద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీ సిపిఐ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలేనిది అన్నారు. అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌల్, నక్క వెంకటస్వామి, వనంసత్యనారాయణ, కాదండి. సాంబయ్య, సిపిఐ నాయకులు ఎగుడ మొండి, ఈరవెని రవి, మదాసు శంకర్, జంగపెల్లి సత్యనారాయణ, శతగోపంకిష్టయ్య, గొవిందుల రమేష్, బోయపోతుల కొమురయ్య, మారపెల్లి రవి, కోదాటి లక్ష్మణ్ రావు, తోకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



**రామకృష్ణాపూర్, మార్చి 23, (జనంసాక్షి) :** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ లో గల శ్రీశ్రీశ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం 24వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించే అర్చకులు సముద్రాల కరుణాకర్ ఆచార్యులు స్వామివారికి బ్రహ్మోత్సవాలలో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం, యాగశాల ప్రవేశం, దేవత ఆహ్వానం, అగ్నిప్రతిష్ట, బలిహరణ, విష్ణు సహస్రనామ పారాయణం, నిచ్చ హెూమములు, పల్లకి సేవ ఆరగింపు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువరంగం భరత్ కుమార్ ఆచార్యులు, అలహరి కిరణ్ కుమార్ ఆచార్యులు, సముద్రాల కరుణాకరాచార్యులు, పరావాస్తు నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లోటస్ పాఠశాల వార్షికోత్సవం




**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని లోటస్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా ఎంఈఓ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు ఇవ్వకపోయినా మంచి విద్య అందించాలని, తద్వారా విద్యార్థుల జీవితాలు బాగుంటాయని పేర్కొన్నారు, విద్య అవశ్యకతను వివరించారు. ఈకార్యక్రమంలో కరెస్పాండెంట్ మద్దెర్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ కే వెంకటేష్, టీచర్లు మౌనిక, వనిత, జ్యోతిర్మయి, గౌతమి, అఖిల, సుమ శ్రీ, నవ్య, దుర్గ భవాని, ప్రవీణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడాలోభాగంగా అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు అవగాహన

**భీమిని, మార్చి 23, (జనంసాక్షి) :** పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం బిమిని మండల కేంద్రంలోని చిన్న అంగన్వాడీ 1, 2 కేంద్రాల్లో అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిన్నపిల్లల తల్లులకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం ప్రోటీన్స్ పచ్చి కూరగాయలు ఆకుకూరల ప్రాధాన్యతను వివరించారు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ స్త్రీలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని దీని ద్వారా బిడ్డ ఆరోగ్యం గా పుడతాడని గర్భిణీలు పాలు పండ్లు పోషక పదార్థాలు ఎక్కువ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు పుట్టిన బిడ్డకు తల్లిపాలను కంపల్సరిగా దాడించాలని ముర్రుపాల ద్వారా చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల నుండి అందుతున్న పోషకపదార్థాలను గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు గర్భిణీలు ప్రతినెల ఆసుపత్రికి వెళ్లి చెక్ చేయించుకోవడంతో పాటు తీసుకోవాల్సిన మందులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం టీబీ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి, సీహెచ్ఓ జలపతి, ఏఎన్ఎం మీనా, ఆశా కార్యకర్త వసంత, వివేక గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఉచిత భోజనం

**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శనివారం ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కొరకు సంసిద్ధం అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత భోజనం అందజేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన తోడే పద్మారెడ్డి, ప్రవాస భారతీయుడు తోడే వెంకట కృష్ణరెడ్డి సహాయ సహకారాలతో మాజీ కౌన్సిలర్ కీ??శే?? డా??వంశీ కృష్ణ రెడ్డి జ్ఞాపకార్థంగా అమ్మ ఒడి ఎన్జిఓ అన్నదాత ప్రాజెక్ట్ బెల్లంపల్లి బ్రాంచి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యుడు బ్రాంచ్ మేనేజర్ హనుమాండ్ల మధుకర్, సభ్యులు హనుమాండ్ల సువర్ణ, నారాయణ, గన్నెవరం తిరుమల చారి, జంజర్ల దినేష్ కుమార్, లెంకల శ్రావణ్ కుమార్ (సన్నియాదవ్) యండి యూసుఫ్, పీక లక్ష్మణ్, మేరుగు రామకృష్ణ యాదవ్, పాల్గొన్నారు.

## మాంటిసోరి పాఠశాలలో హెూలీ వేడుకలు



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 23)**ఈనెల 25వ తేదీ సోమవారం నాడు జరిగే హెూలీ వేడుకలను మాంటిసోరి పాఠశాల ముందుగానే నిర్వహించడం జరిగింది.పాఠశాల కరస్పాం డెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఈ హెూలీ కార్యక్రమాన్ని ప్రాంంభించి హెూలీ యొక్క ప్రాము ఖ్యతను విద్యార్థులకు వివరించారు, హెూలీ పండుగ ప్రతి భారతీయుడికి ఒక పండుగ లాం టిదని, రంగులు ఆనందానికి మరియు సంతోషానికి నిదర్శనమని వారు వివరించారు.విద్యార్థులు ఎల్లవేళలా సంతోషంతో ఉండాలని ఈ హెూలీ వాళ్లకు మంచి రంగుల జీవితాన్నిప్రసాదించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎర్ర ఊర్మిళాదేవి ప్రిన్సిపల్ కడియం శ్రీనివాసులు వైస్ ప్రిన్సిపల్ ఆకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెంచరీ కొట్టిన బామ్మకు 100వ జన్మదిన వేడుకలు



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 23)**శతమానం భవతి శతాయుః పురుష శతేంద్రియే ఆయుషే వేంద్రియే ప్రతితిష్ఠతి అంటే నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా జీవించమని దీని అర్థం. కానీ అలా నిండు నూరేళ్లు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించిన వాళ్ళు చాలా అరుదుగా ఉంటారు. అలా నూరేళ్ల వయసు వచ్చిన సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్న ఓ అవ్వ కొడుకులు కోడండ్లు మనవలు, మనవరాళ్ల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకుంది. వివరాలు లోకి వెళ్తేనర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన గంగుల లచ్చుమ్మ100 సంవత్సరాల జన్మదిన వేడుకలు బంధుమిత్ర సకుటుంబ సపరివార సమేతంగా అత్యంత ఘనంగా జరిగాయి. నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించిన గంగులలచ్చుమ్మతన నూరవ పుట్టిన రోజు వేడుకలను ఆమె సంతానంతో ఘనంగా జరుపుకున్నారు. ఇద్దరుకూతుళ్లు, ముగ్గురు కుమారులు కాగా వారి పిల్లలు, ఆ పిల్లలకు పెళ్లిళ్లు జరగగా వారి పిల్లలు, మనవళ్లు మనవరాళ్లకు కూడా పెళ్లిళ్లు కాగా వాళ్ళ పిల్లలతో గంగులలచ్చుమ్మకు టుంబమే ఓ తయారయ్యింది. ఇక ఈ సంతానంతో కలిసి 100 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకుంది.జమున, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు గణిపాక బిందు, మహిళా సంఘం నాయకురాలు గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, వెన్నెల, అరుణ పద్మ, మైరున, చాంద్బి, జయ, కోమల, పిట్టల పద్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసన



**ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి )**ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సుర్జాపూర్ గ్రామ బుడగజంగం వాడలో అన్న ప్రసన కార్యక్రమాన్ని నిర్వహి ంచినట్లు సూపర్వైజర్ శ్రీలత తెలిపారు. శని వా రం మీ సందర్భంగా పాఠ శాలలోని చిన్నా రులకు అన్నప్రసన చేయడంతో పాటు గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీలత మాట్లాడారు. గర్భిణీ స్త్రీలు పిల్ల తల్లులు సమయపాలన పాటిస్తూ పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త సూచించిన సూచనలు పాటించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, పిల్లతల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వాగ్దేవి పాఠశాల లో ముందస్తు హెూలీ సంబరాలు



**మల్హర్,మార్చి 23( జనం సాక్షి)** మండల కేంద్రంలో తాడిచర్ల గ్రామం లో వాగ్దేవి పాఠశాల లో ముందస్తు హెూలీ సంబరాలు అంగరంగ వైవభంగా చిన్నారులుతో పాఠశాల కారస్పా ండెంట్ రాగం కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వనిత, సంధ్య, లావణ్య, ఉషారాణి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడండి

## బిజెపి మోడీ ప్రభుత్వ కూటమిని ఓడించండి



**వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనం సాక్షి)** భారత స్వతంత్ర సంగ్రామ పోరాట యువకిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 93వ , సంస్మరణ కార్యక్రమం ఈరోజు ఖిలా వరంగల్ లోని పడమరకోట చమన్ సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఏఐకేఎంఎస్ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగింది.ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి మానవ హక్కుల వేదిక నాయకులు బండి కోటేశ్వరరావు పూలమాల వేశారు.అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలను అమలు చేస్తున్నదని పార్లమెంటు ఎన్నికల సమయంలో పౌరసత్వ సవరణ చట్టం అమలుకు పూనుకున్నదని దీనివల్ల దేశంలోని ముఖ్యంగా ముస్లిం ప్రజానీకంపై దాడులు జరిగే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా ముస్లింలు దళితులు ఆదివాసీలు ఇతర వర్గాల ప్రజలపై హింసకాండ కొనసాగిస్తున్నదని ఆయన అన్నారు. పార్లమెంటరీ ప్రభుత్వం ద్వారా దేశవ్యాప్తంగా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తూ రాజ్యాంగపర, ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను నాయకులను టార్గెట్ చేస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులు బణాయించి జైల్లోకి పంపతున్నదని ఆయన విమర్శించారు 13 నెలల రైతాంగ ఉద్యమానికి తలొగ్గి నట్లు నటించి ఇచ్చిన హామీలను తుంగలో , తొక్కిందని ఆయన అన్నారు దేశ కార్మిక వర్గ హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని దీని మూలంగా సామ్రాజ్యవాదులకు దేశ బడా కార్పొరేట్ దోపిడిదారులకు దేశ సంపద దోచుకోవడం తోపాటు కార్మికుల శ్రమ దోపిడీ చేసేందుకు గేట్లు బార్లా తెరిచినట్లైందని ఆయన అన్నారు రాబోయే ఎన్నికల్లో మోడీ బిజెపి దాని మిత్రపక్షాల కూటమిని ఓడించాలని ఆయన ప్రజలను కోరారు . ఇంకా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ గద్దర్ ఆలోచన వేదిక నాయకులు సుద్దాల నాగరాజు మరియు నలిగంటి విజయపాల్ ఐత ప్రవీణ్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మైదం సంజీవ రాజేందర్ హరిబాబు పాణి కృష్ణ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్,రాజగురు సుఖదేవ్ ల ఆశ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందాం



**నర్సంపేట జనం సాక్షి ( మార్చి 23)** నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో భగత్ సింగ్, రాజ గురు, సుఖదేవ్ ల 93వ వర్ధంతి సందర్భ ంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం గణిపాక బిందు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగల రాగసుధ, అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడుతూ.నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్రం కోసం సమానత్వం కోసం అతిపిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ ల ఆశయ స్ఫూర్తితో నేడు మతో న్మా దం, ఫాసిజం విధానాలతో పాలిస్తున్న బిజెపి పాలననుండి దేశా న్ని రక్షించాలని వారు పిలుపునిచ్చారు. దేశం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను ఆ తర్వాత రూపొందించుకున్న రాజ్యాంగాన్ని నేటి బిజెపి మనువాద పాలన చరిత్ర లేకుండా చేస్తుందని అన్నారు. ప్రస్తుతం దోపిడి పెట్టుబడిదారి ఆర్థిక విధానాలతో దేశ ప్రజల స్థితిగతులను మారుస్తున్నారని అలాగే మతం పేరుతో మనువాద పాలన కు ప్రాధాన్యతిస్తూ బిజెపి ప్రభుత్వం ప్రజలను మతం పేరుతో విడదీస్తుందని ఆరోపించారు. నాటి స్వాతంత్ర పోరాట వీరులు యువ కిశోరాలు షాహిద్ భగత్ సింగ్, రాజగురు ,సుఖ దేవ్ ల ఆశయ స్ఫూర్తితో దేశాన్ని రక్షించుకుందామని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ రాజ గురు సుఖదేవ్ ల జయంతి వర్ధంతిలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టి డబ్ల్యు జిల్లా కమిటీ సభ్యురాలు జన్ను జమున, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు గణిపాక బిందు, మహిళా సంఘం నాయకురాలు గోనెల అనిత, గుజ్జుల ప్రియాంక, వెన్నెల, అరుణ పద్మ, మైరున, చాంద్బి, జయ, కోమల, పిట్టల పద్మ, కోమల తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ పై నెగ్గిన అవిశ్వాసం



**పెద్దవంగర మర్చి 23(జనం సాక్షి )**మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో 9 మంది ఎంపీటీసీలు ఉన్నారని ఆర్డీవో నరసింహరావు అన్నారు. శనివారం ప్రజా పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ పెద్దవంగర ఎంపీటీసీ ఎదునూరి శ్రీనివాస్ తన పదవికి గతంలో రాజీనామా చేశా రు. మిగతా 8 మందిలో ఎంపీపీ పోను 7 గురు ఉన్నారు. వీరిలో 6 గురు ఎంపీటీసీలు ఎంపీపీ ఈదురు రాజేశ్వరికి వ్యతిరేకంగా ఓటు వేశారు. దీంతో ఎంపీపీ పై అవిశ్వాసం నెగ్గింది.. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం త్వరలో నూతన ఎంపీపీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు బానోత్ రవీందర్ నాయక్, బొమ్మెరబో యిన కల్పన రాజు యాదవ్,బానోతు విజయసోమన్న , ఈరే ంటి అనురాధశ్రీనివాస్, ఎర్ర సభిత,వెంకన్న , మెట్టు సౌజన్య నగేష్,మాట్లాడుతూ.. ఎంపీపీ భర్త తానే ఎంపీపీగా వ్యవహ రిసు_న్నాడని, అభివృద్ధి పనుల్లో మమల్ని భాగస్వాములను కానివ్వడం ఇవ్వలేదని, మండల ప్రజా పరిషత్ నిధులు దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ఒంటెద్దు పోకడలతో ఏకపక్ష నిర్ణయాలు తీసుకు ంటూ మిగతా సభ్యులను పట్టించుకోలేదని ఆరోపించారు. మాజీ మం త్రి దయాకర్ రావు అండ చూసుకొని మమ్ములను భయ్రబ్రాంతులకు గురి చేసాడని ఆరోపించారు.. కార్యక్రమంలో తహసీ ల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఎంపీవో సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్ రెడ్డి, జాటోద్ నెహ్రూ నాయక్, రంగు మురళి, పొడిశెట్టి సైదులు, దాసరి శ్రీనివాస్, మహేష్, ఎరు కల సమ్మయ్య, చెరుకు సత్యం, ఓరుగంటి సతీష్, వేణు, దంతాలపల్లి రవి, దంతాలపల్లి ఉపేందర్, యూత్ నాయకులు హరి కృష్ణ, వినోద్, మహేష్, శ్యామ్,కార్యదర్శులు ,అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# కివి పబ్లిక్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ సూపర్

## 150 రకాల ఆహార పదార్థాలు తయారీ

## ఆరోగ్యకర ఆహార పదార్థాలపై అవగాహన



**వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో గల ఇవి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం నానుడికి విద్యార్థులు అందరూ సుమారుగా 150 వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా ఇంటి దగ్గరే పేరెంట్స్ యొక్క సహకారంతో తయారు చేసుకుని వచ్చారు బయట ఈరోజు ఎన్నో కల్తీ ఆహారాలు మరియు జంక్ ఫుడ్ తినడం వల్ల విద్యార్థినీ విద్యార్థులు మరియు వారి కుటుంబ సభ్యులు ఎన్నో రోగాల బారిన పడుతున్నారు వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు అలా కాకుండా ఇంటి వద్దనే తయారు చేసినటువంటి చక్కటి పోషక ఆహారము వివిధ సాంప్రదాయపైనటువంటి వంటలను భుజించడం వల్ల మనిషి ఆరోగ్యంతో పాటు ఎంతో ఉల్లాసంగా ఉంటారని భావించి ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరించారు మరియు చిన్ననాటి నుండి విద్యార్థులు మార్కెటింగ్ స్ట్రాటజీని నేర్చుకుంటూ తాము ఇంటి వద్ద నుండి తెచ్చినటువంటి ఈ ఆహార పదార్థాలను ఒక విలువ జోడించి వారు క్రయ విక్రయాలు కూడా చేయడం వల్ల వారి లోపల మార్కెటింగ్ నైపుణ్యము అనేది పెంపొందించడం జరుగుతుందని కూడా వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి డైరెక్టర్ దాసి రజిని వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం రవితేజ రంజిత జోష్న ప్రవంతి మంజుల ఇతరులు పాల్గొన్నారు

# న్యాయసేవాధికార సంస్థ బాధితులకు అండగా ఉంటుంది

## సహాయం కావాలనుకునేవారు నేరుగా సంప్రదించండి

## జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వారు, మహిళలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఎవరైనా ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలనుకుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నా రు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని చైతన్య డిగ్రీ అండ్ పీజీ మహిళా కాలేజీలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జడ్జి జయరాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువ తీ, యువకులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి తగాదాలకు పోకుండా అందరూ రాజీ మార్గంలో నడుచుకోవాలని, ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అనివార్య కారణాలవల్ల ఎవరికైనా సమస్య వచ్చినట్లైతే న్యాయసేవాధికార సంస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫత్తేపురం ఐసిడిఎస్ మాటేడు సెక్టార్ ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాసం



**తొర్రూర్ రూరల్ మార్చి 23(జనం సాక్షి)**తొర్రూర్ మండలంలోని ఫత్తేపురం ఐ సి డి ఎస్ మాటేడు సెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా అక్షరాభ్యాస కార్యక్రమం సూపర్వైజర్ జలగం సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిడిపిఓ హైమావతి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు రక్తహీనత కలిగినటువంటి పిల్లలకు పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు ఆకుకూరలు గుడ్లు పాలు రుణ ధాన్యాలు రోజువారి ఆహారంలో కచ్చితంగా తీసుకోవాలని సూచించారు వాటి వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలియజేశారు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు గర్భవతులు ప్రతినెలా అంగన్వాడి సెంటర్లో బరువు చూసుకోవాలని పిల్లల ఎదుగుదల గురించి కార్యక్రమంలో ఆహ్వానం కల్పించారు తనంతరం భూకుమ్మడిగా పిల్లలకు అక్షరాభ్యాసం చేశారు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పిల్లలకు గర్భిణీ స్త్రీలకు అందించి పిల్లల భవిష్యత్తులో ఐదు సంవత్సరాలు గడిచిన తర్వాత ప్రభుత్వ పాఠశాలకు పంపించి బాగా చదువుకోవాలని ఉద్దేశంతో అంగన్వాడి సెంటర్లు దోహదపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శైలజ పద్మ జ్యోతి ప్రసూన సుభద్ర తదితరులు పాల్గొన్నారూా

# హోలీ పండుగ రోజు కృత్రిమ రంగులను వాడకుండా సహజ సిద్ధమైన రంగులను వాడాలి



**భైంసా మార్చ్ 23 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,భైంసా మండలంలోని చింతలబోరి ప్రాథమికోన్నత పాఠశాల హోలీ పండగను పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు సహజ సిద్ధమైన మోదుగ పువ్వులతో తయారు చేసిన రంగు తయారు చేసుకొనే విధానం ను పిల్లలకు ఉపాధ్యాయుడు యన్ కృష్ణ వివరించడం జరిగింది. ఈ రంగోలి కి కృత్రిమ రంగు లను వాడకుండా ఈ సహజసిద్ధమైన రంగులనే వాడాలని తెలియజేయడం జరిగింది.పాఠశాల లో తయారు చేసిన రంగు ను పిల్లలకు ఇవ్వడం జరిగింది

# శ్రీ సరస్వతి శిశు మందిరం వార్షికోత్సవంలో బలరాం జాదవ్



**బోథ్ మార్చి23( జనంసాక్షి)** శిశుమందిర్ పాఠశాల విద్యార్థులలో జాతీయ సేవ భావాలు కలిగి ఉంటారని తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాధవ్ అన్నారు .శనివారం రోజున ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం 43వ వార్షికోత్సవంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాలలో చదువుకున్న ప్రతీ ఒక్క విద్యార్థిలో జాతీయ భావాలు,సేవా భావాలు కలిగి ఉంటాయని,చదువుతో పాటు సంస్కారం,దేశ భక్తి,హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశుమందిరాలని, ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశుమందిరాలు జ్ఞానగ్రం థాలని, ఎందరోమంది మహనీయులను తీర్చిదిద్దాయని,వాటిని కాపాడే భాద్యత అందరికి ఉందని అన్నారు.

# బాధ్యతల స్వీకారణ



**పెంచికల్ పేట్, మార్చి 23(జనం సాక్షి )**మండల కేంద్రంలోని ఎంపీడీఒ కార్యాలయంలో శనివారం కొత్త ఎంపీడీఓగా పెద్దాపూడి ఆల్ బెర్ట్‌బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా నుంచి కొమురం భీమ్ జిల్లా కు కేటాయించగా కలెక్టర్ ఆదేశాలతో పెంచికల్ పేట్ ఎంపీడీఓగా బాధ్యత తీసుకున్నారు. ఇక్కడే ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న గంగ సింగ్ ఎంపీవోగా విధులు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సిబ్బంది సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యాలయ సిబ్బంది స్వాగతం తెలిపారు.

# ఎన్నికల కమిషన్ అనుమతులు లేకుండా ధర్నా చేసిన వారిపై కేసు నమోదు



**చెన్నూర్, మార్చి, 23 (జనం సాక్షి)** పార్లమెంట్ ఎన్నికల అదృష్ట ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతులు లేకుండా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు ముందు శుక్రవారం మద్దెల భవాని ,కే శిరీష ,ప్రసన్న, రుక్మిని ,సుజాత, మౌనిక, ప్రియాంక, రేవతి, పద్మ మరియు కొంతమంది పై ఎఫ్ ఎస్ టి టీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని పట్టణ సీఐ కే రవీందర్ తెలిపారు. అంతేకాకుండా వారిని ఐదు లక్షల రూపాయల పూ చికత్తుపై ఎమ్మార్వో ముందుబైండోవర్ చేయడం జరిగిందని, ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం పనిచేయడం జరుగుతుందని, ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు



**ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి)**ని యోజకవర్గ కేంద్రంలోని పలువురు బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నియో జకవర్గ కేంద్రంలోని జే కే ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన పార్లమెంట్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఇంచార్జ్ మంత్రి సీతక్క వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ నేరెళ్ల సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గౌరె గంగాధర్, మాజీ సర్పంచ్ మైలారపు గంగారం, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు మధిరె సత్యనారాయణ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటప్పయ్య, రాజేందర్ గౌడ్ , అంకార్ రవి, తదితరులు ఉన్నారు.

## రాఘవపూర్ లో ఘనంగా పోషణ పక్వాడ్



**స్టేషన్ ఘన్పూర్ , మార్చి 23 , ( జనం సాక్షి ) :**మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో అంగన్వాడీ టీచర్స్ సిహెచ్ సుకన్య, జె అనసూర్య ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ చివరి రోజు కార్యక్రమం ఈసీసీఈ డే ఘనంగా నిర్వహించడం జరిగింది. తల్లులకు వంటల పోటీ, పోషక విలువలు పోషకాల గురించి చెప్పడం జరిగింది. ప్రీ స్కూల్ చిల్డ్రన్ అసిస్మెంట్ తల్లులతో చర్చించడం జరిగినది. పిల్లలచే సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు సుకన్య, అనసూర్య మాట్లాడుతూ పోషకా హారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు.ప్రతి సీజన్లో దొరికే పండ్లు, ఆకుకూరలు, చిరు ధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, సమతుల ఆహారంతినాలని దానివలన పోషక విలువ లు పెరిగి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కలుషితనీరు తాగడంవల్ల ఆరోగ్యాలు దెబ్బతింటాయ ని, శుద్ధి చేసిన మంచి నీటిని తాగడంవలన ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ మెంబెర్స్, తల్లులు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# టేకు కలప స్వాధీనం



**పలిమెల, మార్చ్ 23 (జనంసాక్షి)** గోదా వరి నది వెంబడి అక్రమంగా దాచి ఉం చిన కలపను అటవీ అధికారులు స్వా ధీనం చేసుకున్నారు. శనివారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్య ంలో తనిఖీలు నిర్వహించరు. ఈ తనిఖీ లలో భాగంగా సర్వాయిపేట పరిధిలో గోదావరి నది వెంట అక్రమంగా దాచి ఉంచిన అయిదు టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కలప విలువ సుమారు డెబ్బై వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలపను మహదేవపూర్ టింబర్ డిపోకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో సర్వాయిపేట సెక్షన్ ఆఫీసర్ కృష్ణ, లెంకలగడ్డ సెక్షన్ ఆఫీసర్ రాజేందర్, సర్వాయిపేట బీట్ ఆఫీసర్ నాగరాజు, ముకునూరు బీట్ ఆఫీసర్ సదానందం మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలి

### డీఎస్పి రామ్మోహన్ రెడ్డి

**పలిమెల, మార్చ్ 23 (జనంసాక్షి)** విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహదేవపూర్ సిఐ రాజేశ్వర్ రావు తో కలిసి శనివారం పలిమెల పోలీస్ స్టేషన్ ను ఆకస్మింగా తనిఖీ చేసారు. స్టేషన్ సిబ్బంది చేస్తున్నటువంటి విధులను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో జాగ్రత్త గా ఉండాలి అని, గోదావరి తీరప్రాంత గ్రామాలు మరియు మావోయిస్టులు దాటడానికి అనుకూలంగా ఉన్న గోదావరి ఫెర్రీ పాయింట్లు అయినటువంటి సర్వాయి యిపేట, దమ్మూరు, బూరుగు గూడెం, నీలంపల్లి, బండారి గూడెం, ముకునూర్ వంటి గ్రామాలను ఆనుకొని ఉన్న ఫెర్రీ పాయింట్లను తనిఖీ చేసి ప్రస్తుత పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అలాగే చేపలు పట్టే వారి మరియు పడవలు నడిపే వారితో మాట్లాడి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముకునుర్ మరియు పలిమెల గుత్తి కోయ గూడెంలోని గుత్తి కోయల గురించి మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, మహదేవ్ పూర్ సిఐ రాజేశ్వర్ రావు, పలిమెల ఎస్సై తమాషా రెడ్డితో పాటు ఇతర పోలీస్ అధికారులు, సివిల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# నా కంచెను టచ్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ మార్చి 23 (జనంసాక్షి)**పార్టీలో కష్టపడి పనిచేసే వారిని కచ్చితంగా గుర్తిస్తామని ఎవరు నిరుత్సాహపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలోని జేకే ఫంక్షన్ ప్లాజాలో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటు విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కార్యకర్త ధైర్యంతో ముందుకు పోవాలని కార్యకర్త అభివృద్దే తన అభివృద్ధి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గంలో కార్యకర్తలతో కంచె బిగించుకున్నానని నా కంచెను టచ్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎంతటి వారైనా ఉపేక్షించలేనని ఆయన అన్నారు. కార్యకర్తలను కాపాడే బాధ్యత నాదని పార్టీని కాపాడే బాధ్యత మీది అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాథోర్ రమేష్ లాంటి నాయకులకు పార్టీలో అవకాశం లేదని అలాంటి నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోమని ఆయన నొక్కి మరీ చెప్పారు. నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కాకలు తీరిన నాయకులు మా నియోజకవర్గంలో ఉన్నారు మాకు అవకాశం కల్పించండి ఇది డిమాండ్ కాదు రిక్వెస్ట్ అంటూ మంత్రి సీతక్కను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు, బోత్ నియోజకవర్గ ఇన్చార్జి గజేందర్, ఖానాపూర్ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, మున్సిపాలిటీ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, వైస్ చైర్మన్ కావలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు అత్రం భాస్కర్, అత్రం సుగుణ లతోపాటు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



చిట్యాల మార్చి 23 (జనంసాక్షి) మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన బొంకూరి ఐలయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం సత్తన్న సైన్యం చల్లగరిగ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ 5016 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న సైన్యం చల్లగరగ కమిటీ సభ్యులు అల్లె నాగరాజు, నంబల రంజిత్, దూదిపాల వాసు దేవ రెడ్డి, దూదిపాల లక్ష్మణ్ రెడ్డి ,సిరిపెల్లి నరేష్, మామిడి అనిల్, మేకల రమేష్, సంఘ రమేష్, గువ్వ శ్రీకాంత్, దూడపాక శ్రీనివాస్, దూదిపాల మహేందర్ రెడ్డి, విక్రమ్ సింగ్, కట్ల మహేష్, బాలగోని నాగార్జున, గొల్లపెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి

### వైద్యాధికారి సరోజ



**జనం సాక్షి, చెన్నరావు పేట**ప్రజల నిర్లక్ష్య ంతో క్షయ వ్యాధి ప్రాణాంతకం అవుతు ందని వైద్యాధికారి సరోజ అన్నారు. శనివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్స వాన్ని పురస్కరించుకొని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పిస్తూ వ్యాధి లక్షణాల గురించి వివరించారు.ఈ సందర్భంగా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,ఆకలి లేకపోవటం మరియు బరువు తగ్గటం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి తేమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు.వ్యాధి నిర్ధారణ అయ్యిన వారు ప్రభుత్వం ఉచితంగా అందించే చికిత్స క్రమం తప్పకుండా తీసుకోవాలని, వ్యాధి గ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన పథకం కింద ప్రతినెల రూపాయలు 5 వందలను పోషక ఆహారం తీసుకోవటానికి ఉపయోగించుకోవాలని అన్నారు.ఇట్టి భత్యం చికిత్స పూర్తి కాలం వరకు అందిస్తారని తెలియచేశారు.ఆ తరువాత సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వరరావు, సూపర్ వైజర్లు నర్సింగ్ ఆఫీసర్ స్వరూపరాణి,హేమలత,ఫర్మసిస్ట్ హెల్త్ అసిస్టెంట్లు శివాజీ, వెంకట్ రెడ్డి, లింగమూర్తి పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడికి యత్నించిన ఇన్స్ స్పెక్టర్ సస్పెండ్



**వరంగల్ బ్యూరో, మార్చి 23 (జనం సాక్షి)** మైనర్ బాలిక పై లైంగిక దాడికి యత్నించి ఫోక్సో కేసులో అరెస్టయిన భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ బండారి సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ ఉత్తర్వులు జారీచేసారు. భూపాలపల్లి జిల్లాలో సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ గా పనిచేస్తున్న బండారి సంపత్ కుమార్ గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయూసి పోలీస్ స్టేషన్ ఎస్. ఐ గా విధులు నిర్వహించే సమయంలో ఒక మహిళతో ఏర్పడింది. సదరు మహిళ కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఓ కాలనీలో నివాసం వుంటోంది. ఇన్స్ స్పెక్టర్ సంపత్ పరిచయంతో మహిళ కాపురంలో గొడవలు రావడంతో భర్తతో దూరమైన మహిళ తో ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ సహజీవనం చేయసాగాడు.దీనితో సదరు మహిళా భర్త గతంలో వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ కు ఫిర్యాదు చేయగా సంపత్ కుమార్ సిపి రంగనాథ్ వీఆర్ అటాచ్ చేసారు. కొద్ది రోజుల తర్వాత సంపత్ కుమార్ కు ఇన్స్ స్పెక్టర్ గా పదోన్నతి పై భూపాలపల్లి జిల్లా సైబర్ క్రైం ఇన్స్ స్పెక్టర్ నియమించబడ్డాడు. ఇదే క్రమంలో ఇన్స్ స్పెక్టర్ సంపత్ సదరు మహిళ వద్దకు వస్తూ పోతున్న క్రమంలో సంపత్ దృష్టి మహిళ కుమార్తె పై పడింది. ఇటీవల కాలం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ అ బాలికపై అత్యాచారానికి యత్నించాడు. ఈ సంఘటనతో సదరు మహిళ కేయుసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ అనంతరం ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ పోలీసులు ఫోక్సో కేసు క్రింద అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారి బాలికపై అత్యాచారానికి యత్నించినందుకు ఇన్స్ స్పెక్టర్ సంపత్ పై శాఖపరమైన తీసుకునే చర్యల్లో భాగంగా భూపాల్ పల్లి సైబర్ క్రైమ్ ఇన్స్ స్పెక్టర్ సంపత్ కుమార్ ను సస్పెండ్ చేస్తూన్నట్లుగా మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ వెల్లడించారు

# అంగరంగ వైభవంగా తిరుమలనాథ స్వామి కళ్యాణం





**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 23 , ( జనం సాక్షి ) :**మండల కేంద్రం లోని గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజున శ్రీ తిరుమలనాథ స్వామి కళ్యాణం కలకోట రంగాచార్యులు, రామానుజాచార్య లు, జీడికంటి వరుణాచార్యుల బృందం వేదమంత్రాల మధ్య అత్యంత వైభవంగా, అంగరంగ వైభవంగా స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణం సందర్భంగా స్వామి వారి కళ్యాణంతో పాటు అర్చకులు వేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నా యి. ముందు కలకోట రంగాచారి తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు మేల తాళాలతో కళ్యాణ మండపం మీదకు తీసుకువచ్చారు. అనంతరం తిరుమల నాథ స్వామి కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ కళ్యాణా నికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణం అయిపోయేంతవరకు ఉండి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా వచ్చిన భక్తులకు కుంభం గణేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమం లో శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ అభివృద్ధి శాశ్వత దాత కలకోట రంగాచారి, అర్చకులు కలకోట రామానుజాచార్యులు, జీడికంటి వరుణాచార్యులు, తూప్రాన్ వెంకట శేషాచార్యులు, ఆరుట్ల మనుదీపాచా ర్యులు ,శ్రీరంగంవెం కటన రసింహాచార్యులు,అమరావది రామ నరసింహచార్యులు, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గన్ను నరసిం హులు, గన్ను శ్రీనివాస్,యాద శ్రీనివాస్, కొలిపాక సతీష్, కుంభం నరేందర్, గోలి రాజ శేఖర్, తెల్లాకుల రామకృష్ణ,కుంభం రాజయ్య, కుంభం గణేష్,కుంభం మధు,గౌరిశెట్టిశ్రీనివాస్,రేండ్లసమ్మయ్య, బొజ్జ రాజు ముదిరాజ్,ప్రతాపగిరి కుమారస్వామి,గట్టు రాజు,గట్టు రమ రమేష్, గుంటి నరేష్, గోనెల రాజేంద ర్,ముప్పిడి రాములు,పొన్న సత్యనారాయణ, మోటం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

## ఎస్పీ సుధీర్ రామనాద్ కేకన్



**గంగారం మార్చి 23 (జనం సాక్షి)**పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా మహబుబాబాద్ జిల్ల పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని మహబూబాద్ జిల్లా ఎస్పీ గంగారం మండల తిరుమలగండి గ్రామంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా జిల్లా కు వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, మరియు సిఆర్పిఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల పై , నక్సల్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ హెచ్చ రించారు. పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగ కుండా ప్రశాంత వాతావ రణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, గంజా, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబంది, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. యువత క్రికెట్ ఆడుతుండగా వారితో సరదాగా క్రికెట్ ఆడి యువతను మద్యం, గంజా వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించాడు . అలాగే స్వయముగా బైకు నడుపుతూ గంగారం మండలములో పర్యటించి సిబ్బందికి ఎలక్షన్ కు సంబంధించి సూచనలు చెసారు . ఈ కార్యక్రమంలో మహబుబాబాద్ డి.ఎస్.పి. తిరుపతి రావు ,గూడురు సీఐ బాబురావు ,మహబూబాద్ రూరల్ ,బయ్యరం సీఐ లు ,మహబూబాద్ డివిజన్ పరిదిలోని ఎస్సైలు స్థానిక ఎస్సై రవి కుమార్, పోలిస్ సిబ్బంది , సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గోన్నారు .

# ఉపాధి హామి పనుల పరిశీలించిన ఎంపిడిఓ



**పలిమెల, మార్చ్ 23 (జనంసాక్షి)**పలిమెల మండలం దమ్మూరు గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను అధికారులతో కలిసి ఎంపిడిఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ పనులకు వచ్చిన వారిని కలిసి తగు జాగ్రత్తలు తెలిపారు. కుంట పునరుద్ధరణ పనులను పరిశీలించిన అనంతరం ఆ గ్రామంలో ఉన్నటువంటి కూలీలందరూ వేసవికాలంలో ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఓ సునీత, మరియు ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు ఉన్నారు.

# బిజెపి పార్టీకి శ్రీనివాస్ నాయక్ రాజీనామా

## రాజీనామా దిశగా మరి కొందరు మండల నాయకులు



**మల్హార్,మార్చి 23(జనంసాక్షి)** బిజెపి మండల ప్రదాన కార్యదర్శిగా కొనసాగుతున్న మండలంలోని అన్సాన్ పల్లి గ్రామానికి చెందిన లావుడ్యా శ్రీనివాస్ నాయక్ బిజెపి మండల ప్రదాన కార్యదర్శి పదవితో పాటు , పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. శనివారం తన రాజీనామా పత్రాన్ని మండల అధ్యక్షునికి అందజేసినట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి బిజెపి పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకుల తీరు నచ్చక పార్టీకి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలిపారు. కాగా మరికొందరు మండల ముఖ్య నాయకులు కూడా మంథని నియోజకవర్గ స్థాయి నాయకుల తీరుతో అసంతృప్తితో రగులుతూ పార్టీని వీడనున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహేష్ యాదవ్



**తొర్రూరు: 23 మార్చి (జనం సాక్షి)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలని యూత్ కాంగ్రెస్ తొర్రూరు పట్టణ అధ్యక్షులు బసనబోయిన మహేష్ యాదవ్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శనివారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వచ్చే విధంగా యువత కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 4 గ్యారంటీలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వరంగల్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి 50 వేల పై మెజార్టీ వచ్చేందుకు కాంగ్రెస్ యూత్ నాయకులు కృషి చేయాలని కోరారు.

# పరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిల హల్చల్



**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద ఆకతాయిల ఆగడాలు ఎక్కవ అయ్యాయి. ఆకతాయిలు అధిక శబ్దం వచ్చే బైక్ లపై ముగ్గురు, నలుగురు కూర్చొని పరీక్ష సమయం అయిపొయిన అనంతరం అటు ఇటు రౌండ్లు వేస్తూ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఏదో పని మీద అటు వెళ్లారు, ఇటు వచ్చారు అనుకుంటే వేరే కావచ్చు కానీ అదే పనిగా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ పెద్ద పెద్ద శబ్దాలతో బైక్ లపై విన్యాసాలు చేయడం వల్ల విద్యార్థులతో పాటు ఇతరులు సైతం ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే సైలెన్సర్ లను ప్రభుత్వం నిషేధం విధించినా మైనర్లు అలాంటి బైక్ లను వాడటం, మైనర్లకు బైక్ ఇవ్వొద్దనే నిబంధనలు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు బైక్ లు ఇవ్వడంతో వాళ్ళకే కాకుండా ఇతరులు కూడా ప్రమాదాల పడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఆకతాయిల అటకట్టి, ఇబ్బందులను తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మహిళా ఉచిత శిక్షణ సెంటర్ ను సందర్శించిన సింగపురం ఇమ్మానుయేల్ రాజ్



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 23 , (జనం సాక్షి) :**టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ స్టేషన్ఘ న్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు మహిళలకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ శిక్షణ అందిస్తున్న మహి శిలాయి సెంటర్ ను ఇందిరా కుమారుడు సింగపురం ఇమ్మాను యేల్ రాజ్ శనివా రం సందర్శించారు.ఉచిత శిక్షణ పొందుతున్న మహిళ లందరితో మాట్లాడి వారు చేస్తున్న పనిగూర్చి తెలుసు కొని ఉచిత శిక్షణ అందిస్తున్న చింత అహల్య ను అభినందించి వారికి ప్రభుత్వం తరపున సహాయాన్ని అందించి వారికిఅండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగ పురం దయాకర్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యద ర్శి సింగపురం నాగయ్య,మండల మహిళా అధ్యక్షురా లు చింత జ్యోత్స్న, మహిళా కాంగ్రెస్ నాయకురాలు వడ్లూరి మౌనిక, పద్మ,మండల నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

## శ్రావణిని సన్మానించిన ఇన్స్పెక్టర్ మల్లయ్య



**వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనం సాక్షి)** అన్ని తానే అయ్యి ఆటో నడుపుతూ తన కుటుంబ భారాన్ని మోస్తున్న శ్రావణిని వరం గల్ నగరంలోని మిల్స్ కా లనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య శని వారం సన్మానించారు. వరంగల్ జిల్లా కొమ్మాల గ్రామ సమీ పంలోని దసురు తండాకు చెందిన హలవతు శ్రావణి తన తండ్రి కుటుంబానికి దూరంగా ఉండటంతో తానే ఇంటికి పెద్ద దిక్కయి ఆటో నడుపుతూ తన ముగ్గురు చెల్లెళ్లకు చదివిస్తూ అండగా నిలుస్తున్న పరిస్థితి. కుటుంబ భారాన్ని తన భుజాన వేసుకుని సమాజానికి ఆదర్శము గా ఉంటూ, మగవారికి తీసిపోని విధంగా అందరి మన్ననలను పొందుచున్న శ్రావణిని ఇన్స్పెక్టర్ మల్లయ్య పిలిచి మెచ్చుకొని సన్మానించడం జరిగింది .

## జనహిత సేవా సమితి చలివేంద్రం ప్రారంభం



**బెల్లంపల్లి, మార్చి 23, (జనంసాక్షి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో బెల్ల ంపల్లి పట్టణం కాంట చౌం స్తా వద్ద శనివారం చలి వేంద్రం బెల్లంపల్లి వన్ టౌన్ పట్టణ సీఐ దేవయ్య చేతుల మీదుగా ప్రారంభి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి లో ప్రజల దాహార్తి ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అని జనహిత సేవా సమితి సభ్యులని అభినందించారు. అనంతరం జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి చలివేంద్రం ఏర్పాటు తో ప్రారంభించబడి ఈ రోజుతో ఎనిమిదవ సంవత్సరం చలివేంద్రం ప్రారంభించడం జరిగిందని, ఎండల నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు మరియు జనహిత సబ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెల్లీ రాజలింగు, జనహిత సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి రోడ్లకు మరమ్మతు చేపట్టాలి



**బెల్లంపల్లి, మార్చి23, (జనం సాక్షి) :**బెల్లంపల్లి నియె ాజకవర్గం తాండూర్ మండలంలోని తాం డూర్, కొత్తపల్లి ఐబీ రైల్వే అండర్ బ్రిడ్జిల గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. మీటరూ దూరానికో గుంతలు ఉండడం వల్ల ప్రజలు ఇబ్బం దు లు పడుతున్నారు. కొత్తపల్లి రైల్వే బ్రిడ్జి నుండి ఐబీ వెళ్లే వైపు సిసి రోడ్డు పై కంకర తేలి గుంతలు కావడంతో ద్విచక్రవాహన వాహనదారులు స్కిడ్ ఐ కింద పడడం వలన గోపాల్ నగర్ గ్రామానికి చెందిన ప్రయాణికునికి చేయి పాశ్చర్ అయి ఆసుపత్రుల పాలవుతున్నారు. ఇకనైనా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జిల రోడ్లను మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# నూతన విద్యా విధానం రద్దు చేయాలి

### భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

### పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్



**డోర్నకల్/కురవి, మార్చి 23(జనం సాక్షి)** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (విలేజ్) గుండ్రాతి మడుగులో పిడిఎస్యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల గోడ పోస్టర్లు అవిష్కరణ చేయడం జరిగింది. భగత్ సింగ్ ఇచ్చిన స్ఫూర్తితో బిజెపి మతోన్మాద పాలనకు వ్యతిరేకంగా యువతరం, విద్యార్థిలోకం ఉద్య మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేక ంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా, రష్యా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమిం చాలన్నారు. దేశంలో రోజు రోజుకీ మతోన్మాదం, ఫాసిజం పెరుగు తుంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకా శాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమసమాజం కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చరిత, అఖిల, , ప్రకాష్, భారత్, జైపాల్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి:జిల్లా ఎస్పి సుదీర్ రామనాద్ కేకన్




**కొత్తగూడ మార్చి 23 జనంసాక్షి:**రానున్న పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా మహబుబాబాద్ జిల్లా పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపడుతున్న పోలీసు యంత్రాంగం. మహబూబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామనాద్ కేకన్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుతంగా ఎన్నికలు జరిగేలా,ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజల్లో నమ్మకం,భరోసా,భద్రత కలిగేలా సీఆర్పీఎఫ్ కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ పి సుదీర్ రామనాద్ కేకన్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు,సి ఆర్ పి ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత,భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి చేపడుతున్నామని అన్నారు. ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలో అక్రమ ంగా డబ్బు,వ ుద్యం,ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరిక ట్టేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం నక్సలైట్ కి సంబంధించిన గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. అనుమానాస్పద వ్యక్తులు ఎక్కడ కనిపిం చిన పోలీస్ శాఖకు వివరాలు అందించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం అనంతరం ద్విచక్ర వాహనంపై గంగారం మండలం మార్గమధ్యలో తిరుమలగండి వద్ద యువత క్రికెట్ ఆడుతుండగా వారితో సరదాగా క్రికెట్ ఆడి యువతతో కాసేపు ముచ్చడించారు. గంగారం మండలములో పర్యటించి సిబ్బందికి ఎలక్షన్ కు సంబ ంధించి సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహబు బాబాద్ డి.ఎస్.పి తిరుపతి రావు,గూడురు సి ఐ బాబురావు, మహబూబాద్ రూరల్,బయ్యారం సీఐ లు ,గూడూర్ ఎస్సై నగేష్, కొత్తగూడ ఎస్సై వివిధ మండలాల ఎస్ ఐ లు,పోలీస్ సిబ్బంది,సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు .

# పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్సై ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

**మహదేవపూర్ మార్చి 23 (జనం సాక్షి ).**రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహదేవపూర్ ఎస్సై కె ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనలకు సంబంధించిన ధ్రువపత్రాల తో పాటు డ్రైవింగ్ లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించి సరియైన దువప్రత్రాలులేని వారిని గుర్తించి జరిమానా విధించడం జరిగిందని అదేవిధంగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి సీజ్ సీ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అనంతరం బొమ్మ పూర్ ఎలికేశ్వరంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. చుట్టుపక్కలో ఉన్నటువంటి వాతావరణాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

